Follow: @ANNTELUGU
03-07-2026
ANN తెలుగు
# మహా పత్రిక
శుక్రవారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 168 పేజీలు-08 వెల-రూ.1
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




# భారత ఆర్థికాభివృద్ధిపై జపాన్ విశ్వాసం

### దశాబ్దంలో 10 ట్రిలియన్ యెన్ పెట్టుబడుల లక్ష్యం

ఢిల్లీ, మహా : భారత్-జపాన్ ప్రత్యేక వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా రెండు దేశాల మధ్య కీలక చర్చలు జరిగాయి. న్యూఢిల్లీలో జపాన్ ప్రధానమంత్రి సనాయే తకైచితో జరిగిన సమావేశంలో ద్వైపాక్షిక సంబంధాల నుంచి ఆర్థిక సహకారం, కృత్రిమ మేధ, సాంకేతికత, రక్షణ, భద్రత, ఔషధ రంగాల వరకు విస్తృత అంశాలపై చర్చించినట్లు భారత ప్రధాని తెలిపారు. వచ్చే పదేళ్లలో జపాన్ నుంచి భారత్‌కు 10 ట్రిలియన్ యెన్‌ల పెట్టుబడులను ఆకర్షించడం, భారత్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న జపాన్ కంపెనీల సంఖ్యను రెట్టింపు చేయడమే ఉమ్మడి లక్ష్యమని వెల్లడించారు. భారత్, జపాన్ మధ్య ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న ప్రత్యేక వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్య మిగతా 2వ పేజీలో

**టాప్ న్యూస్**

## పాలిటిక్స్‌లోకి సూర్య?



- తమిళనాట ప్రచారం
- వైరల్ అయిన రాజకీయ ఎంట్రీ వార్తలు
- సూర్య టీమ్ అధికారిక వివరణ

03

## పేదల ఇళ్లపైనే హైడ్రా చర్యలా?

- తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం



03

## అమరావతి కాదు... విజయవాడే రాజధాని



- జగన్ సంచలన వ్యాఖ్యలు.
- రాజధానిపై మరోసారి స్పందన
- విజయవాడలో మీడియాతో వ్యాఖ్యలు.

03



### మూసీ రివర్ ఫ్రంట్‌కు

# లైన్ క్లియర్


- రూ. 7,345 కోట్లతో మొదటి దశ ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం
- సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో 6,278 పోస్టులు మంజూరుకు ఆమోదం
- రాష్ట్రంలో వీబీ జీరామ్‌జీ పథకం అమలుచేయాలని నిర్ణయం

**హైదరాబాద్, మహా :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించబోతున్న మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ మొదటి దశ పనులకు లైన్ క్లియర్ అయింది. అన్ని రకాల అనుమతులు జారీ చేస్తూ కేబినెట్ పరిపాలనా అనుమతులు జారీ చేసింది. తొలి దశలో 21 కిలోమీటర్ల పొడవునా రూ.7,345.12 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ సచివాలయంలో గురువారం జరిగిన కేబినెట్ భేటీలో ఈ. ఈ సమావేశంలో వీబీ జీ రామ్ జీ , మూసీ ప్రక్షాళన, ప్రభుత్వ ఉపాధ్యాయులకు అల్పాహారం సహా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మంత్రిమండలి సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మిగతా 2వ పేజీలో

### రెవెన్యూ అధికారుల

# బరితెగింపు

## ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న భవనాన్ని స్వాధీనం చేసుకున్నారు సరే.. రక్షణ చర్యలేవి..?




### కొండాపూర్ సర్వే నెంబర్ 59లో గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్న నిర్మాణ పనులు

### నకిలీ పత్రాలతో నిర్మాణ అనుమతులు పొందిన అక్రమార్కులు

- ప్రభుత్వ భూమంటూ నిర్ధారించిన సర్వే రిపోర్ట్
- మీనమేషాలు లెక్కిస్తున్న అధికార యంత్రాంగం
- జీ హెచ్ ఎం సీ నిర్మాణ అనుమతులు రద్దు చేయక పోవటం వెనుక ఆంతర్యమేమిటి..?
- రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమంటు ఏర్పాటుచేసిన బోర్డు మాయం
- సీజింగ్ బోర్డు మాయం చేసిన అక్రమార్కులపై క్రిమినల్ కేసులేవి.. ?

02

ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు రియల్ మాఫియాతో కుమ్మక్కై కోట్ల రూపాయల విలువైన భూములు అన్యక్రాంతమవటానికి పరోక్షంగా సహకారం అందిస్తున్నట్లు వాస్తవ పరిస్థితులు తేటతెల్లంచేస్తున్నాయి.. నకిలీ పత్రాలు సృష్టించి కొండాపూర్ సర్వే నెంబర్ 59 లో గల 223.1 స్క్వేర్ మీటర్ల భూమిని ఆక్రమించి స్టిల్ట్ ప్లస్ ఏడు అంతస్తుల నిర్మాణాలు చేపడుతుంటే మహా పత్రిక, ఏ ఎన్ ఎన్ ఛానల్ సంయుక్తంగా చేసిన ఆపరేషన్ బట్టబయలు చేసింది.లంచాల మత్తులో మొద్దు నిద్ర నటిస్తున్న రెవెన్యూ, జీ హెచ్ ఎం సీ అధికారులను నిద్రలేపింది.. అప్పటివరకు హడావిడి చేసిన సదరు అధికారులు ప్రజలను నమ్మించేందుకు భవనాన్ని సీజ్ చేశామంటూ డ్రామాలాడారు.. నిర్మాణ పనులు సజావుగా సాగేందుకు రెవెన్యూ, జీ, హెచ్ ఎం సీ అధికార్లకు అడిగినంత ముడుపులు ముట్ట జెప్పినట్లు జోరుగా ప్రచారం సాగుతోంది..


GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT

Office of the
Deputy Collector & Tahsildar,
Serilingampally Mandal.

No. B/ 516 /2026-1. Dated:18.05.2026.

NOTICE UNDER SECTION 6 OF LAND ENCROACHMENT ACT, 1905.

To
M/s Marks Hospitality Services
Rep.by its Managing Partners Sri. Y.Subramanyam Raju and
Sri. Ereddy Sambi Reddy Regd. Office at Plot No.10, 595 Homes,
First Floor, Road No.5A, Kennedy Global School.
Nanadanavanam Colony, Bachupally, Medchal-Malkajgiri District-500090.

Whereas you are found to be in unauthorized occupation of the land specified in the schedule which is the property of Government and for which you are liable to pay assessment under section 3 of the Act. III of 1905, you are hereby required to vacate the land within (3) days from the date of services of this Notice, failing which you will be summarily evicted from the land and any crop or other produced raised on the land and any building or other construction erected or anything deposited thereon will be held liable to forfeiture.

SCHEDULE

| Village | Sy.No. & Sub-Dvn | Description Land | Total Extent Ac-gts | Occupied Extent | Name of Occupation |
|---|---|---|---|---|---|
| Kondapur | 59 | Government land | 57-09 | 223.01 Sq. Mts | Illegal building construction is under progress. |

The Addl. Mandal Girdawar of this office is hereby authorized to carry out the eviction and to take possession of land and retain in proper custody, anything on the land, which is liable to forfeiture.

18/05/2026
Deputy Collector & Tahsildar,
Serilingampally Mandal.


Copy to the Addl. Mandal Girdawar, Serilingampally Mandal for necessary action.

**223.1 స్క్వేర్ మీటర్ల ప్రభుత్వ భూమిని ఆక్రమించారని నోటీసులు జారీ చేసిన రెవెన్యూ అధికారులు**

## బుల్లెట్‌ప్రూఫ్ వాహనాలు, ఎస్కార్ట్‌లపై కత్తెర

02

మాజీలకు, మాజీ ఉన్నతాధికారులకు సెక్యూరిటీ కోత.





## డీఎస్పీ భీమ్‌రెడ్డి అరెస్ట్.. 200 కోట్ల అక్రమాస్తులు

2 కిలోల బంగారు ఆభరణాలు సహా భారీగా ఆస్తులు గుర్తింపు

02

- హైదరాబాద్‌తో పాటు మొత్తం 16 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు
- మణికొండ మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్ నరేందర్ రెడ్డి ఇంట్లోనూ సోదాలు



## టీజీపీఎస్సీ మరో నోటిఫికేషన్

**హైదరాబాద్, మహా:** ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న వ్యవసాయ పట్టభద్రులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శుభవార్త తెలిపింది. తెలంగాణ రాష్ట్ర విత్తన, సేంద్రియ ధ్రువీకరణ సంస్థలో సీడ్ సర్టిఫికేషన్ అధికారుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 19 రాష్ట్రస్థాయి పోస్టులను భర్తీ చేయనున్న ఈ నియామక ప్రక్రియకు జూలై 7 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఆగస్టు 12 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం తెలంగాణ రాష్ట్ర విత్తన, సేంద్రియ ధ్రువీకరణ సంస్థలో సీడ్ సర్టిఫికేషన్ అధికారులుగా మొత్తం 19 ఖాళీలను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులు రాష్ట్ర స్థాయి కేడర్‌కు చెందినవిగా కమిషన్ స్పష్టం చేసింది.

### అన్నాడీఎంకేకు భారీ షాక్
### టీవీకేలో చేరిన ఇద్దరు మాజీ మంత్రులు

03






### తెలంగాణ అప్పులపై నేను చెప్పింది తప్పయితే

# రాజీనామా చేసేందుకు సిద్ధం

- మా ఆరోపణలపై కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదు?
- మంత్రి జూపల్లి కృష్ణారావు ఫైర్
- ఉదయం నుండి సాయంత్రం దాకా హైడ్రామా
- హరీష్ రావు అరెస్ట్.. గన్ పార్క్ వద్ద మంత్రుల ప్రెస్ మీట్లు
- సీఎం, మంత్రులు తొడగొట్టి తోకముడిచారు.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

02




## వాళ్ల డ్రామా చూస్తుంటే బిగ్ బాస్ షో చూస్తున్నట్టుంది :బండి సంజయ్



03

# రెవెన్యూ అధికారుల బరితెగింపు

**స్పెషల్ టాస్క్ ఫోర్స్ మహా :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శేరిలింగం పల్లి మండలం, కూకట్పల్లి జోనల్, మాదాపూర్ సర్కిల్ పరిధి కొండాపూర్ లో భూకబ్జా దారుల అరాచకం శృతిమించిపోతోంది . సర్వే నెంబర్ 60 లో ఆరు వందల చదరపు గజాల స్థలం ఉన్నట్లు చూపించి రెండు భవనాలకు వేరు వేరుగా స్టిల్ట్ ప్లస్ మూడు ఫ్లోర్లు కు నిర్మాణ అనుమతులు పొందారు. కాని వాస్తవంగా సర్వే నెంబర్ 59లో గల ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు జరుగుతున్నట్లు గూగుల్ ఎర్త్ మ్యాప్ ద్వారా బట్టబయలైంది. రెవెన్యూ అధికార్లకు పిర్యాదులు అందినప్పటికి కబ్జా దారులు లక్షలాది రూపాయలు ముడుపులు ముట్ట జెప్పటంతో వారితో కుమ్మకై ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు మహా పత్రిక, ఏ ఎన్ ఎన్ ఛానల్ దృష్టికి తీసుకొచ్చారు.వెంటనే స్పందించిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ మే 11 నుండి అక్షర పోరాటం చేసి అక్రమార్కుల చెరలో ఉన్న రు 5 కోట్ల విలువైన ప్రభుత్వభూమిని కాపాడిన సంగతి మహా పాఠకుల కు తెలిసిందే.


OFFICE OF THE GREATER HYDERABAD MUNICIPAL CORPORATION — BuildNow
BUILDING PERMIT ORDER AND WORK COMMENCEMENT LETTER

To,

| | | | |
|---|---|---|---|
| M/s MARKS HOSPITALITY SERVICES, | | File No: | 000216/GHMC/00206/IABP/C21/2025 |
| Rep/by ITS MANAGING PARTNERS, 1. YAMANAMANDA SUBRAMANYAM RAJU and 2. ENREDDY SAMBI REDDY | | Permit No: | 0140/GHMC/IA/C21/2025 |
| PLOT NO. 10, SSS HOMES, FIRST FLOOR, ROAD-5A, KENNEDY GLOBAL SCHOOL ROAD, NANDANAVANAM COLONY, BACHUPALLY, HYDERABAD-500090. TELANGANA. | | Date: | 26/04/2025 |

Dear Sir/Madam,

Sub: Greater Hyderabad Municipal Corporation - Proposed Construction of **Individual Residential Building** consisting of **Stilt For Parking + 3 Upper Floor** , to an extent of **337.19 Sq mt**, situated at Plot No: **PLOT NO. 13-C** , Locality: **KONDAPUR**, Survey No: **60** , Village **Kondapur** , **Chanda Nagar Circle 21** , **Serilingampally Zone** , **Serilingampally Mandal** , **Rangareddy District** - Building Permit Order and Work Commencement Letter - Reg.


Ref: 1. Your Building Application File No : **000216/GHMC/00206/IABP/C21/2025** dated: **11/04/2025.**
2. Post verification dt **26/04/2025**

With reference to subject cited, it is to inform that You have obtained provisional building permission for construction of Individual Residential Building consisting of **Stilt For Parking + 3 Upper Floor**, to an extent of **337.19 Sq mt**, situated at Plot No: **PLOT NO. 13-C** , **KONDAPUR** Locality, Survey No: **60** , Village **Kondapur**, **Serilingampally Mandal**, **Rangareddy District**, Instant Approval based on the self certification submitted by you and the authority has conducted the Post verification as per GHMC TG-bPASS Act. It is observed that the provisional building permission obtained by you is found correct and you can proceed with the construction subject to the following conditions:

1. If the abutting road width is less than 30 feet (9.00 Mts.), 15 feet (4.5 Mts.) from the center of the existing road has to be left for road widening in addition to front setback as per rule 4 (a) of G.O. Ms. No. 168 MA dt:07-04-2012 or required area affected under Master Plan road.
2. The built up area shall be limited to the remaining plot area after leaving the road affected area and all sides setbacks.

DETAILS OF PERMISSION SANCTIONED

రెండు భవనాలకు వేరు వేరుగా జారీచేసిన జీహెచ్ ఎంసీ అనుమతులు


OFFICE OF THE GREATER HYDERABAD MUNICIPAL CORPORATION — BuildNow
BUILDING PERMIT ORDER AND WORK COMMENCEMENT LETTER

To,

| | | | |
|---|---|---|---|
| M/s MARKS HOSPITALITY SERVICES, | | File No: | 001348/GHMC/01088/IABP/C21/2025 |
| Rep/by ITS MANAGING PARTNERS, 1. YAMANAMANDA SUBRAMANYAM RAJU and 2. ENREDDY SAMBI REDDY | | Permit No: | 0664/GHMC/IA/C21/2025 |
| PLOT NO. 10, SSS HOMES, FIRST FLOOR, ROAD-5A, KENNEDY GLOBAL SCHOOL ROAD, NANDANAVANAM COLONY, BACHUPALLY, HYDERABAD-500090. TELANGANA. | | Date: | 26/05/2025 |

Dear Sir/Madam,

Sub: Greater Hyderabad Municipal Corporation - Proposed Construction of **Individual Residential Building** consisting of **Stilt For Parking + 3 Upper Floor** , to an extent of **223.01 Sq mt**, situated at Plot No: **PLOT NO. 12-C** , Locality: **KONDAPUR**, Survey No: **60** , Village **Kondapur** , **Chanda Nagar Circle 21** , **Serilingampally Zone** , **Serilingampally Mandal** , **Rangareddy District** - Building Permit Order and Work Commencement Letter - Reg.

Ref: 1. Your Building Application File No : **001348/GHMC/01088/IABP/C21/2025** dated: **09/05/2025.**
2. Post verification dt **26/05/2025**

With reference to subject cited, it is to inform that You have obtained provisional building permission for construction of Individual Residential Building consisting of **Stilt For Parking + 3 Upper Floor**, to an extent of **223.01 Sq mt**, situated at Plot No: **PLOT NO. 12-C** , **KONDAPUR** Locality, Survey No: **60** , Village **Kondapur**, **Serilingampally Mandal**, **Rangareddy District**, Instant Approval based on the self certification submitted by you and the authority has conducted the Post verification as per GHMC TG-bPASS Act. It is observed that the provisional building permission obtained by you is found correct and you can proceed with the construction subject to the following conditions:

1. If the abutting road width is less than 30 feet (9.00 Mts.), 15 feet (4.5 Mts.) from the center of the existing road has to be left for road widening in addition to front setback as per rule 4 (a) of G.O. Ms. No. 168 MA dt:07-04-2012 or required area affected under Master Plan road.
2. The built up area shall be limited to the remaining plot area after leaving the road affected area and all sides setbacks.

DETAILS OF PERMISSION SANCTIONED

## భవనం సీజ్ వట్టి మాటేనా..?

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శేరిలింగంపల్లి తహసీల్దార్ మహిపాల్ రెడ్డి హెచ్చరించిన మాట వట్టి మాటేనా..? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.కొండాపూర్ సర్వే నెంబర్ 59లో గల ప్రభుత్వ భూమి గల్లంతు అనే వార్త కథనాన్ని మహా పత్రిక ప్రచురించింది.ఆమేరకు రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు సంయుక్తంగా రంగంలోకి దిగి విచారణ చేపట్టినట్లు నటించారని స్థానికులు పేర్కొంటున్నారు. కొండాపూర్ సర్వే నెంబర్ 59 లో గల 223.1 స్క్వేర్ మీటర్ల భూమిని ఆక్రమించి నిర్మాణం చేపడుతున్న బహుళంతస్తుల భవనాన్ని స్వాధీనం చేసుకుంటామని శేలింగంపల్లి తహసీల్దార్ మహిపాల్ రెడ్డి నమ్మబలికారని . ప్రభుత్వ భూమికి నకిలీ పత్రాలు సృష్టించి జీ హెచ్ ఎం సీ నుండి నిర్మాణ అనుమతులు పొందారని, ఆ నిర్మాణ అనుమతులు రద్దు చేయాలనీ జీ హెచ్ ఎం సీ అధికార్లకు లేఖ రాసామని చెప్పటం అవస్తామంటూ వారు అభిప్రాయపడుతున్నారు..ఉన్నాతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని ఎంతటి వారైనా సరే వదిలమని అలాగే క్రిమినల్ కేసులతోపాటు జైల్లో పెడతామని హెచ్చరించారని .కాని అధికార్ల అండదండలతో సీజింగ్ బోర్డు ను తొలగించారని నెల గడవకముందే అక్రమార్కులు చెలరేగిపోయి యదేచ్ఛగా నిర్మాణ పనులు సాగిస్తున్నారని, అధికారుల అండ లేకుండా ఇదేలా సాధ్యమవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.సీజ్ చేసిన భవనాన్ని కబ్జాదారులు నిర్మాణం చేస్తున్న నేపథ్యంలో తహసీల్దార్ మహిపాల్ రెడ్డి ని వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన స్పందించలేదు.. ఇప్పటికైనా సైబరాబాద్ మున్సిపల్ కమీషనర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ స్థలాని ఆక్రమించి చేపడుతున్న నిర్మాణాన్ని స్వాధీనం చేసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.





మహా పత్రికలో ప్రచురించబడిన కథనాలు

# డీఎస్పీ భీమ్‌రెడ్డి అరెస్ట్.. 200 కోట్ల అక్రమాస్తులు

**హైదరాబాద్, మహా :** రాష్ట్ర పోలీస్ శాఖలో ఉన్నాతాధికారిగా ఉంటూ, అధికార బలంతో కోట్లాది రూపాయల అక్రమాస్తులు కూడబెట్టిన ఒక అవినీతి తిమింగలం ఏసీబీ వలకు చిక్కింది. పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ విభాగంలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సంకిరెడ్డి భీమ్ రెడ్డిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదైంది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లోని మొత్తం 16 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో జరిపిన సోదాల్లో కళ్లు చెదిరే స్థాయిలో రూ.200కోట్ల విలువైన ఆస్తులు, నగదు, బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ భీమ్‌రెడ్డి ఆదాయానికి మించిన ఆస్తులను కలిగి ఉన్నారని సమాచారంతో ఏసీబీ రంగంలోకి దిగింది. ఆయన నివాసంతో పాటు, బంధువులు, ముఖ్య అనుచరులు, బినామీల ఇళ్లపై ముమ్మరంగా సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, వందల ఎకరాల వ్యవసాయ భూములు, కిలోల కొద్దీ బంగారం, వెండి ఆభరణాలతో పాటు భారీగా నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ సొంత నివాసంలో రూ. 3.60 లక్షల నగదు లభించగా ఆయన బినామీ ఇంట్లో ఏకంగా రూ. 40 లక్షల నగదు లభ్యమైంది. మొత్తం రూ. 43.6 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామని అధికారులు వెల్లడించారు డీఎస్పీ ఇంట్లో దాదాపు 2 కిలోల బంగారు ఆభరణాలు, 20 కిలోల వెండి వస్తువులను అధికారులు సీజ్ చేశారు. వివిధ బ్యాంకు ఖాతాల్లో సుమారు రూ. 19.91 లక్షల నగదు నిల్వలను గుర్తించి, ఆ అకౌంట్లను స్తంభింపజేశారు. శ్రీ రాఘవేంద్ర రాక్ సాండ్ మినరల్స్ అనే సంస్థలో డీఎస్పీ రూ. 75 లక్షల మేర పెట్టుబడి పెట్టినట్లు పత్రాలు లభ్యమయ్యాయి. ఆస్తులతో పాటు డీఎస్పీ నివాసంలో అక్రమంగా నిల్వ ఉంచిన 23 విదేశీ మద్యం బాటిళ్లను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

**భారీగా ఆస్తులు**

ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్న పత్రాల ప్రకారం డీఎస్పీ భీమ్ రెడ్డి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పక్క రాష్ట్రంలో భారీగా స్థిరాస్తులను కూడబెట్టారు. వాటి అధికారిక విలువ కొన్ని కోట్లలో ఉండగా, మార్కెట్ విలువ వందల కోట్లకు పైనే ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇబ్రహీంబాగ్‌లోని లగ్జరీ వెస్సెల్లా మెడోస్‌లో ఒక విల్లా, టెలికాం నగర్‌లో జీ ప్లస్



2 అంతస్తులతో పెంట్‌హౌస్ కూడిన ఒక ఇల్లు, టెలికాం నగర్‌లో ఒక ఫ్లాట్, గచ్చిబౌలిలో మరో ఐషోరామ ఫ్లాట్, తెల్లాపూర్‌లో రెండు ఫ్లాట్లు, మణికొండలో 500 గజాల విస్తీర్ణంలో ఉన్న జీ ప్లస్ 5 అంతస్తుల కమర్షియల్ కాంప్లెక్స్‌లో భారీ వాటా ఉన్నట్లు అధికారులు తెల్చారు. మణికొండ ప్రాంతంలోనే మరో 3,000 చదరపు అడుగుల కమర్షియల్ ఫ్లాట్ ఉన్నట్లు సోదాల్లో గుర్తించారు. ప్రగతి రిసార్ట్స్ సమీపంలో 500 గజాల ఫ్లాట్, నాగోల్ కామినేని ఆస్పత్రి సమీపంలో 200 గజాల ఫ్లాట్, పటాన్‌చెరు జీపీఆర్ హౌసింగ్ సొసైటీ సమీపంలో 400 గజాల ఫ్లాట్, పటాన్‌చెరులోనే మరో 200 గజాల ఫ్లాట్, వికారాబాద్ జిల్లా మొమిన్‌పేట్‌లో 1,000 గజాల ఖాళీ స్థలం, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో 3.5 ఎకరాల వ్యవసాయ భూమి, వికారాబాద్ జిల్లా మొమిన్‌పేట్‌లో 2 ఎకరాల వ్యవసాయ భూమి, వికారాబాద్ జిల్లా సీసీ కుంట మండలం ముచింతల గ్రామంలో 4.20 ఎకరాల వ్యవసాయ భూమి, కర్ణాటకలో ఒకచోట 6 ఎకరాలు, మరోచోట ఏకంగా 38 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి. బెంగళూరు సమీపంలోని దేవనహళ్లిలో 1 ఎకరం విలువైన భూమిని అధికారులు గుర్తించారు. ఆయనకు సంబంధించిన మరికొన్ని బినామీ అకౌంట్లు, లాకర్లు, ఇతర ప్రాంతాల్లోని ఆస్తులపై విచారణ ఇంకా కొనసాగుతోందని ఏసీబీ ప్రకటన ద్వారా వెల్లడించింది పోలీస్ శాఖలోనే డీఎస్పీ హోదాలో ఉంటూ, ఆదాయానికి మించి ఇంత భారీ స్థాయిలో అక్రమాస్తులు కూడబెట్టడం సిటీలో సంచలనంగా మారింది. డీఎస్పీ భీమ్ రెడ్డిని ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

# సవాల్ విసరడం కాదు సుమీ.. చర్చలకు రావాలి

**మాజీ ట్రైకార్ చైర్మన్ తాటి.**

**దమ్మపేట, జూలై 2 మహా :** కాంగ్రెస్ పాలకులకు సవాల్ విసరడం మాత్రమే తెలుసుగానీ చర్చలకు రావడం తెలీదని రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ ,మాజీ శాసనసభ్యులు ,బిఆర్ఎస్ నేత తాటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, రాష్ట్ర అప్పులపై బహిరంగ చర్చకు రావాలంటూ మంత్రి జూపల్లి కృష్ణారావు విసిరిన సవాల్‌ను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు స్వీకరించారని అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు తెలిపారు. చర్చ కోసం తెలంగాణ భవన్‌లో ఎదురు చూస్తుండగా, చివరి నిమిషంలో చర్చా వేదికను ,మంత్రి జూపల్లి చాకచక్యంగా గన్‌పార్క్‌కు మార్చడం ఆశ్చర్యకరమన్నారు. గన్‌పార్క్‌కు బయల్దేరిన హరీష్‌రావుని, బీఆర్ఎస్ నాయకులను తెలంగాణ భవన్ వెలుపలే భారీగా మోహరించిన పోలీసులు అడ్డుకుని, తోపులాటల మధ్య హరీష్ రావును అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ,ముందస్తు పథకం ప్రకారమే పక్కా ప్రణాళికతో అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజాస్వామ్య విలువలను పక్కనపెట్టి, పోలీసుల ద్వారానే పాలన సాగిస్తోందని ఆయన మండిపడ్డారు. చర్చలకు వెనుకాడే పాలన మరెంతోకాలం కొనసాగదని జోస్యం చెప్పారు. అరెస్టు లతో ప్రజాస్వామ్య విలువలను కాపాడలేరని హెద్దేవా చేశారు. ప్రజలు అంతా గమనిస్తూనే ఉన్నారని తెలిపారు.



# మూసీ రివర్ ఫ్రంట్‌కు లైన్ క్లియర్

( మొదటి పేజీ తరువాయి )

మీడియాకు వివరాలను వెల్లడించారు. ఇవాళ తొలిసారిగా పేపర్‌లెస్ కేబినెట్ భేటీని నిర్వహించారు. రాష్ట్రంలో వీబీ జీ రామ్‌జీ పథకాన్ని అమలు చేయాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. అభ్యంతరాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారు. మూసీ ప్రాజెక్టు మొదటి దశకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మంత్రివర్గ సమావేశ వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వివరించారు.




## కేబినెట్ కీలక నిర్ణయాలు ఇవే

- రాష్ట్రంలో వీబీ జీరామ్‌జీ పథకాన్ని అమలు చేయాలని కేబినెట్ నిర్ణయం
- అభ్యంతరాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని మంత్రిమండలి నిర్ణయం
- మూసీ ప్రాజెక్టు మొదటి దశకు కేబినెట్ ఆమోదం
- రూ. 7,345 కోట్లతో మూసీ మొదటి దశ ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం
- టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో 6,278 పోస్టులు మంజూరుకు ఆమోదం
- గోదాములు, విద్యాలయాలు, సంస్థల నిర్మాణం కోసం స్థలాలు కేటాయించాలని నిర్ణయం
- టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో 6,278 పోస్టులు మంజూరు
- మూసీ ప్రక్షాళనలో భాగంగా రూ. 7,345 కోట్లతో ఫేజ్ 1 కోసం టెండర్లు పిలిచేందుకు కేబినెట్ ఆమోదం
- 12వ తరగతి వరకు అల్పాహారం, పాలు, మధ్యాహ్నభోజనం ఇవ్వాలని నిర్ణయం
- విద్యార్థులతోపాటు, టీచర్లు, లెక్చరర్లు, సిబ్బందికి కూడా అల్పాహారం, పాలు, మధ్యాహ్నభోజనం ఇవ్వాలని నిర్ణయం

# బోడుప్పల్‌లో ఉద్రిక్తత కల్వకుంట్ల కవిత అరెస్ట్

**హైదరాబాద్, మహా :** తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ శివారులోని బోడుప్పల్‌లో గురువారం ఆమె నిరసన కార్యక్రమం నిర్వహిస్తుండగా ఈ పరిణామం చోటు చేసుకుంది. కవితతో పాటు పలువురు తెలంగాణ జాగృతి నేతలు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చడం లేదని కవిత ఆరోపించారు. ఉప్పల్ భగాయత్ వంటి ప్రాంతాల్లో ఉద్యమకారులకు భూములు కేటాయించడంలో ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని, ఇచ్చిన హామీలను



విస్మరిస్తోందని ఆమె విమర్శించారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆమె ఈ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఆందోళన సందర్భంగా పోలీసులు, నిరసనకారుల మధ్య స్వల్ప వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. ఈ సందర్భంగా జరిగిన తోపులాటలో కవితకు స్వల్పగాయాలయ్యాయి. అనంతరం కవితను, ఇతర నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు.

### తెలంగాణ అప్పులపై నేను చెప్పింది తప్పయితే

# రాజీనామా చేసేందుకు సిద్ధం

**హైదరాబాద్, మహా :** తెలంగాణ రాష్ట్ర అప్పులపై బుధవారం తాను చెప్పిన అంకెలు తప్పయితే రాజీనామా చేసేందుకు సిద్ధమని ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. తన వద్ద అప్పులకు సంబంధించి అన్ని రికార్డులూ ఉన్నాయని, బీఆర్ఎస్ నేతలు చర్చకు రావాలని మరోసారి సవాల్ విసిరారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ ఇంకా బుకాయిస్తున్నారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు నెలకు రూ.6 వేల కోట్లు వడ్డీ కడుతున్నామన్న ఆయన, దీనిపై మాజీ సీఎం కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తన మాట అబద్ధమైతే కేసీఆర్‌తో అప్పుల విషయంపై మాట్లాడాలని కోరుతున్నట్లు మంత్రి జూపల్లి తెలిపారు. పదేళ్లపాటు మీరు చేసిన అప్పుల గురించి కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను మీడియాకు చెప్పాలన్న ఆయన బీఆర్ఎస్ చేసిన అప్పు కళ్లకు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజలను ఎల్లకాలం మోసం చేయలేరని పేర్కొన్నారు. కార్పొరేషన్ పేరుతో అప్పు చేసి కాళేశ్వరం కట్టామని చెబుతున్నారని దానికి చేసిన అప్పును రైతుల నుంచి వసూలు చేస్తారా? అని మంత్రి జూపల్లి ప్రశ్నించారు. ఒక్కో రైతు నుంచి రూ.20 లక్షలు వసూలు చేస్తారా? అని ధ్వజమెత్తారు. తాను చెప్పిన అంకెలు తప్పయితే రాజీనామా చేసేందుకు సిద్ధమన్నారు.

**హరీష్ రావు అరెస్ట్.. ఉద్రిక్తత**

తెలంగాణలో గురుకులాల టెండర్లు, రాష్ట్ర అప్పులు, ప్రభుత్వ పాలన అంశాలపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ పోరు గురువారం తీవ్ర ఉత్కంఠకు దారితీసింది. బహిరంగ చర్చకు వెళ్తున్నామని ప్రకటించిన మాజీ మంత్రి హరీశ్‌రావు, ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు తెలంగాణ భవన్ వద్దే అడ్డుకోవడం, అనంతరం వారిని అదుపులోకి తీసుకుని కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించడం రోజంతా రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించింది. విడుదల అనంతరం మీడియా సమావేశంలో హరీశ్‌రావు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ పలు అంశాలపై విస్తృత ఆరోపణలు చేశారు. అమరవీరుల స్తూపం వద్దకు బయలుదేరిన హరీశ్‌రావు, ఇతర బీఆర్ఎస్ నాయకులను పోలీసులు తెలంగాణ భవన్ వద్ద అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఈ తోపులాటలో హరీశ్‌రావు కిందపడిపోయిన ఘటన ఉద్రిక్తతను మరింత పెంచింది. పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు పలువురు నేతలను అదుపులోకి తీసుకున్నారు.

**సీఎం, మంత్రులు తొడగొట్టి తోకముడిచారు..**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

అప్పులపై చర్చకు సిద్ధమని సవాళ్లు విసిరిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు తీరా సమయం వచ్చేసరికి తోకముడిచి పారిపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సవాల్ విసిరి చేతకాక పారిపోయిన వీరి బాగోతాన్ని రాష్ట్ర ప్రజలంతా కళ్లారా చూశారని మండిపడ్డారు. తానే స్వయంగా తెలంగాణ భవన్‌కు వస్తున్నానని ప్రగల్బాలు పలికిన మంత్రి జూపల్లి కృష్ణారావు కోసం ప్రత్యేకంగా కుర్చీ వేసి, శాలువాతో మూడు గంటలపాటు వేచి చూసినా రాలేదని అన్నారు. మంత్రి రాకుండా మొహం చాటేయడంతోపాటు మరో చోట డ్రామాకు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరికి గన్ పార్క్ వద్ద చర్చకు సిద్ధమై బయలుదేరిన హరీశ్‌రావును, ఇతర నేతల్ని అరెస్టు చేయడం, మమ్ములను అడుగడుగునా అడ్డుకోవడం సిగ్గుచేటని ఫైర్ అయ్యారు. అక్కడ కూర్చుని మంత్రులు సవాళ్లు విసరడం, ఇక్కడ పోలీసులను పెట్టి అడ్డుకోవడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని దుయ్యబట్టారు. కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించిన నేతలను పరామర్శించేందుకు కూడా వెళ్లకుండా అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమతో చర్చించే దమ్ము ఈ పిరికిపందలకు లేదని అన్నారు.



# భారత ఆర్థికాభివృద్ధిపై జపాన్ విశ్వాసం

( మొదటి పేజీ తరువాయి )

సంబంధాలు కొత్త దశలోకి అడుగుపెడుతున్నాయని సమావేశంలో అభిప్రాయపడినట్లు వెల్లడైంది. ఇరు దేశాల మధ్య పరస్పర విశ్వాసం, ప్రజాస్వామ్య విలువలు, స్వేచ్ఛాయుత ఆర్థిక వ్యవస్థల పట్ల నిబద్ధత ద్వైపాక్షిక బంధాలను మరింత బలోపేతం చేస్తున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలకంగా మారుతున్న కృత్రిమ మేధ, ఆధునిక సాంకేతికత, ఆవిష్కరణల రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత విస్తరించేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. పరిశోధన, నూతన ఆవిష్కరణలు, డిజిటల్ పరివర్తన, అత్యాధునిక తయారీ రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంచాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, సముద్ర భద్రతకు ఇరు దేశాలు ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో రక్షణ, భద్రతా రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించడంపై కూడా చర్చలు జరిగాయి. వ్యూహాత్మక సమన్వయం, భద్రతా సమాచార మార్పిడి, సంయుక్త సహకార కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే అంశాలు సమావేశంలో ప్రస్తావనకు వచ్చినట్లు వెల్లడైంది.భారత్ ఔషధ తయారీలో ప్రపంచవ్యాప్తంగా కీలక స్థానంలో ఉండగా, జపాన్ అత్యాధునిక వైద్య సాంకేతికతలో ముందంజలో ఉంది. ఈ నేపథ్యంలో ఔషధ పరిశోధన, తయారీ, ఆరోగ్య సేవలు, వైద్య పరికరాల అభివృద్ధి వంటి రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంచేందుకు ఇరు దేశాలు ఆసక్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఆర్థిక రంగంలో సహకారాన్ని మరింత విస్తరించేందుకు వచ్చే పదేళ్లలో జపాన్ నుంచి భారత్‌కు 10 ట్రిలియన్ యెన్‌ల పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా నిర్ణయించినట్లు భారత ప్రధాని వెల్లడించారు. అలాగే ప్రస్తుతం భారత్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న జపాన్ కంపెనీల సంఖ్యను రెట్టింపు చేయాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ లక్ష్యం సాధ్యమైతే తయారీ, మౌలిక వసతులు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, డిజిటల్ రంగాల్లో భారీ పెట్టుబడులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రపంచ ఆర్థిక, వ్యూహాత్మక పరిస్థితులు వేగంగా మారుతున్న తరుణంలో భారత్-జపాన్ సంబంధాలు మరింత ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. తాజా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక భాగస్వామ్యం, భద్రతా సహకారాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. రానున్న దశాబ్దంలో ఇరు దేశాల మధ్య ఆర్థిక, పారిశ్రామిక, వ్యూహాత్మక అనుబంధం మరింత బలోపేతం కానుందనే సంకేతాలను ఈ భేటీ స్పష్టంగా ఇచ్చింది.

### బుల్లెట్‌ప్రూఫ్ వాహనాలు,

# ఎస్కార్ట్‌లపై కత్తెర

**మాజీలకు, మాజీ ఉన్నతాధికారులకు సెక్యూరిటీ కోత.**

**హైదరాబాద్, మహా :** తెలంగాణ పోలీస్ శాఖ భద్రతా వ్యవస్థలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. ప్రస్తుత భద్రతా అవసరాలు, ముప్పు అంచనాల ఆధారంగా పలువురు మాజీ పోలీసు ఉన్నతాధికారులు, కొంతమంది ప్రజాప్రతినిధులు, అధికారులకు కల్పిస్తున్న భద్రతా ఏర్పాట్లను పునఃసమీక్షిస్తూ బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, ఎస్కార్ట్ వాహనాలు, గన్‌మెన్ల సంఖ్యలో కోత విధించే నిర్ణయం తీసుకుంది. ఇటీవల భద్రతా వాహనాల ఉపసంహరణ అంశం న్యాయస్థానంలోనూ చర్చకు వచ్చిన నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది. పోలీస్ శాఖ తాజా సమీక్షలో భాగంగా పదవీ విరమణ చేసిన కొంతమంది మాజీ డీజీపీలు, మాజీ పోలీసు ఉన్నతాధికారులకు ఇప్పటి వరకు కొనసాగుతున్న బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను ఉపసంహరించాలని నిర్ణయించింది. మాజీ డీజీపీలకు కేటాయించిన ఎస్కార్ట్ వాహనాలను కూడా తొలగించే ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలుస్తోంది. అలాగే కొంతమంది ప్రస్తుత అధికారులకు అందిస్తున్న బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కేటాయింపును కూడా సమీక్షించి అవసరమైన మార్పులు చేపడుతున్నట్లు సమాచారం. పలువురు రాజకీయ నాయకులు, మాజీ అధికారులు, ఇతర వీఐపీలకు అందిస్తున్న వ్యక్తిగత భద్రతా సిబ్బందిలో కూడా మార్పులు చేశారు. గతంలో కేటాయించిన



అధిక సంఖ్యలో గన్‌మెన్ల స్థానంలో ప్రస్తుతం చాలా మందికి ఒకరు వ్యక్తిగత భద్రతా సిబ్బంది, ఒకరు సహాయక భద్రతా సిబ్బంది ఉండే విధంగా భద్రతను పరిమితం చేశారు.

# పేదల ఇళ్లపైనే హైడ్రా చర్యలా?.



**తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం.**

హైదరాబాద్, మహా : తెలంగాణలో చెరువుల పరిరక్షణ, పూర్తి ట్యాంక్ మట్టం పరిధిలోని అక్రమ నిర్మాణాల తొలగింపు కోసం ఏర్పాటు చేసిన హైడ్రా పనితీరుపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. చెరువుల ఆక్రమణలను అరికట్టడంలో సమాన న్యాయం పాటించాల్సిన అధికారులు కేవలం పేదల ఇళ్లనే లక్ష్యంగా చేసుకుంటున్నారనే అభిప్రాయాన్ని ధర్మాసనం వ్యక్తం చేసింది. తార్నాకలోని ఎర్రకుంట చెరువు ఆక్రమణలకు సంబంధించిన రిట్ పిటిషన్ విచారణ సందర్భంగా న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలు అధికార యంత్రాంగంపై తీవ్ర ప్రశ్నలను లేవనెత్తాయి.

తార్నాక ప్రాంతంలోని ఎర్రకుంట చెరువు ఆక్రమణలపై సీనియర్ న్యాయవాది విజయ్ గోపాల్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు విచారించింది. దాదాపు ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు క్రమంగా ఆక్రమణలకు గురవుతోందని, దీనివల్ల చెరువు స్వరూపం దెబ్బతింటోందని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. చెరువు రక్షణకు బాధ్యత వహించాల్సిన సంబంధిత శాఖలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆయన వాదించారు. ఎర్రకుంట ఆక్రమణలపై జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు, హైడ్రా, లేక్ ప్రొటెక్షన్ కమిటీకి పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని పిటిషనర్ కోర్టుకు వివరించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆక్రమణలు మరింత పెరుగుతున్నాయని, చెరువుల పరిరక్షణ లక్ష్యం నీరుగారుతోందని పేర్కొన్నారు.

**హైడ్రా, జీహెచ్ఎంసీపై ధర్మాసనం అసహనం**

పిటిషనర్ వాదనలు విన్న అనంతరం ధర్మాసనం జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కేవలం పేదల ఇళ్లను మాత్రమే లక్ష్యంగా చేసుకుని కూల్చివేతలు చేపడుతున్నారని, కానీ ఇలాంటి అసలు ఆక్రమణలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించింది. చట్టం అందరికీ సమానంగా వర్తించాలనే సూత్రాన్ని అధికారులు పాటిస్తున్నారా లేదా అనే అంశంపై కూడా ధర్మాసనం సందేహం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ జీహెచ్ఎంసీ, హైడ్రా, నీటి పారుదల శాఖ అధికారులకు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఎర్రకుంట చెరువు ఆక్రమణలపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించింది. ఈ కేసులో తదుపరి విచారణను ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసిన హైకోర్టు, అప్పటిలోగా సంబంధిత శాఖలు తమ వివరణ సమర్పించాలని ఆదేశించింది. చెరువుల పరిరక్షణ, పూర్తి ట్యాంక్ మట్టం పరిధిలోని ఆక్రమణల తొలగింపుపై ప్రభుత్వ యంత్రాంగం తీసుకుంటున్న చర్యలపై ఈ విచారణ ప్రాధాన్యత సంతరించుకుంది. హైకోర్టు తాజా వ్యాఖ్యలతో చెరువుల ఆక్రమణల నిరోధం, హైడ్రా పనితీరు, అమలు వ్యవస్థలో పారదర్శకత వంటి అంశాలు మరోసారి రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

# అమరావతి కాదు... విజయవాడే రాజధాని

**జగన్ సంచలన వ్యాఖ్యలు.**



**విజయవాడ, మహా :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అంశంపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. "అమరావతి కాదు... విజయవాడే మన రాజధాని" అని పేర్కొంటూ రాజధాని వ్యవహారంపై తన అభిప్రాయాన్ని వెల్లడించారు. విజయవాడలో క్రాంతి కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన "అమరావతి కాదు... వాస్తవానికి విజయవాడే మన రాజధాని. అందరం ఇక్కడే ఉంటాం. మన కళ్లెదుటే పోలీసు స్టేషన్, సీపీ, డీజీపీ, ముఖ్యమంత్రి, హోం మంత్రి కార్యాలయాలు ఉన్నాయి. ఇంత సమీపంలో ఈ ఘటన జరిగినా బాధిత కుటుంబానికి న్యాయం జరగలేదు. రాజధానిలోనే స్పష్టంగా ఒక రాకెట్ నడుస్తోంది" అని వ్యాఖ్యానించారు.

# కన్నాల బస్తీలో కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించిన పోలీసులు

**బెల్లంపల్లి, మహా:** బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల బస్తీలో గురువారం పోలీసుఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బెల్లంపల్లి 1 టౌన్ ఎస్.హెచ్.ఓ కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది కార్డన్ & సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కన్నాల బస్తీలో 60 ద్విచక్ర వాహనాలను* తనిఖీ చేశారు. వాహనదారులకు ఆర్.సి, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ వంటి సరైన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపేవారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వివరించారు.గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై* అవగాహన కల్పించారు. వీటిని సేవించడం, విక్రయించడం చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎస్.హెచ్.ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ మీ ప్రాంతంలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చి నివాసం ఉంటున్న వ్యక్తుల సమాచారాన్ని వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, అసాంఘిక కార్యకలాపాల సమాచారం వెంటనే తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పూర్తిగా పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, వాహనదారులు సానుకూలంగా స్పందించారు.



# పాలిటిక్స్ లోకి సూర్య?

## తమిళనాట ప్రచారం

**మహా :** స్టార్ హీరో సూర్య త్వరలోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టనున్నారంటూ వచ్చిన వార్తలు కోలీవుడ్ వర్గాల్లో కలకలం రేపాయి. సోషల్ మీడియాలో ఈ ప్రచారం జోరుగా సాగడంతో దీనిపై సూర్య టీమ్ అధికారికంగా స్పందించి పూర్తి స్పష్టత ఇచ్చింది. సూర్య ఎన్నో ఏళ్లుగా 'అగరం ఫౌండేషన్' ద్వారా విద్యార్థులకు, పేదలకు అండగా నిలుస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన అభిమాన సంఘాలు కూడా ఈ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటాయి. ఇటీవల చెన్నైలో జరిగిన 'సూర్య అఖిల భారత అభిమానుల పరిరక్షణ సంఘం' సమావేశంలో సంఘ ప్రతినిధి ఆర్. వీరమణి మాట్లాడుతూ భవిష్యత్తులో సూర్య రాజకీయాల్లోకి రావడం ఖాయమనే అర్థం వచ్చేలా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను ఆధారం చేసుకుని కొన్ని తమిళ మీడియా సంస్థలు కథనాలు ప్రచురించడంతో సూర్య రాజకీయ అరంగేట్రం వార్త వేగంగా వైరల్ అయింది. విజయ్ తరహాలోనే సూర్య కూడా ప్రజా సేవ నుంచి రాజకీయాల్లోకి వస్తున్నారని అభిమానులు అంచనా వేశారు. ఈ ప్రచారం ఊపందుకోవడంతో సూర్య టీమ్ వెంటనే రంగంలోకి దిగింది. సూర్యకు రాజకీయాల్లోకి రావాలనే ఆలోచన ప్రస్తుతానికి ఎంతమాత్రం లేదని స్పష్టం చేసింది.

# అన్నాడీఎంకేకు భారీ షాక్ టీవీకేలో చేరిన ఇద్దరు మాజీ మంత్రులు

**చెన్నై, మహా :** తమిళనాడులో అన్నాడీఎంకేకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పార్టీకి చెందిన కీలక నేతలు, మాజీ మంత్రులు డాక్టర్ సి. విజయభాస్కర్, ఎం.ఆర్. విజయభాస్కర్ అధికార తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీలో చేరారు. వీరితో పాటు సుమారు 15,000 మంది మద్దతుదారులు కూడా పార్టీ మారడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. చెన్నై సమీపంలోని మామల్లపురంలో గల ఒక ప్రైవేట్ హోటల్‌లో గురువారం ఈ భారీ చేరికల కార్యక్రమం జరిగింది. టీవీకే ప్రధాన కార్యదర్శి ఎన్. ఆనంద్ ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. మంత్రి ఆధవ్ అర్జున కొత్తగా చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అన్నాడీఎంకే నాయకత్వంపై తీవ్ర అసంతృప్తితోనే తాము పార్టీ మారుతున్నట్లు మాజీ మంత్రులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సి. విజయభాస్కర్ మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు మరియు తర్వాత కూడా టీవీకేతో పొత్తు పెట్టుకోవాలని తాము పార్టీ అధిష్ఠానానికి పలుమార్లు సూచించినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంజీఆర్ సిద్ధాంతాలకు విరుద్ధంగా డీఎంకేతో పొత్తుకు ప్రయత్నిస్తుండటంతో తాము పార్టీలో ఇమడలేకపోయామని తెలిపారు. ప్రజల్లో అపారమైన విశ్వాసం నింపిన విజయ్ నాయకత్వంలోని టీవీకేలో చేరడమే సముచితమైన నిర్ణయమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల అనంతరం జరిగిన అతిపెద్ద చేరికల్లో ఇది ఒకటి. ఈ ఇద్దరు మాజీ మంత్రులతో పాటు మరో మాజీ మంత్రి ఎస్. వలర్మతి, ఎం.ఎస్.ఎం. ఆనందన్, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, 208 మంది యూనియన్ కార్యదర్శులు కూడా టీవీకేలో చేరారు. కరూర్, పుదుక్కోట్టై జిల్లాల నుంచి సుమారు 200 బస్సులు, 600 కార్లలో భారీ సంఖ్యలో మద్దతుదారులు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. ఈ చేరికలు కేవలం 'ట్రైలర్' మాత్రమేనని, రాబోయే ఎన్నికల్లో టీవీకే వంద శాతం విజయం సాధిస్తుందని విజయభాస్కర్ ధీమా వ్యక్తం చేశారు.

# సీఎంఆర్ డెలివరీ ప్రక్రియ వేగవంతం చేయాలి

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు**



**మంచిర్యాల, మహా :** జిల్లాలోని రైస్ మిల్లర్లు 2025 26 రబీ సీజన్ సంబంధిత ధాన్యం సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు వెల్లడించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) ఛాంబర్ లో పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి రైస్ మిల్లర్లతో సీఎంఆర్ డెలివరీ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 202526 ప్రస్తుత రబీ సీజన్ సంబంధిత సీఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలని కోరారు. 202425 రబీ, 202526 ఖరీఫ్ సీజన్ల సంబంధిత ధాన్యం సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ కార్యాచరణ రూపొందించాలని వివరించారు. మిషన్ కె 100 లో భాగంగా సిఎంఆర్ డెలివరీ ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 15 లోగా ధాన్యం వేలానికి సంబంధించిన బకాయిలను 100 శాతం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



# అప్పుల బాధతో వ్యక్తి అదృశ్యం

**పిఎస్ లో ఫిర్యాదు చేసిన భార్య**

**కుషాయిగూడ , మహా :** అప్పుల బాధతో ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదులు తెలిపిన వివరాల ప్రకారం మార్వాడి లైన్లో రావికంటి ఈశ్వర్ ( 44) భార్య పిల్లలతో కలిసి నివసిస్తున్నారు. ఈశ్వర్ ఈనెల 30వ తేదీన ఇంట్లో ఎవరికి చెప్పకుండా సాయంత్రం తన స్కూటీపై బయటికి వెళ్లి సాయంత్రం తిరిగి రాలేదు. ఈ మేరకు భార్య ఈశ్వర్ గురించి చుట్టుపక్కల వెతికిన తెలిసిన వారి వద్ద వెతికిన సమాచారం లభించలేదు. అప్పుల బాధతోనే ఈశ్వర్ ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయాడని, ఫోన్ ఇంట్లోనే పెట్టి పోయాడని, భార్య రజిత జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేస్తున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# ఇంటింటికీ ఓటర్ల జాబితా పరిశీలన చేపట్టిన బీజేపీ

- అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా చర్యలు
- ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి

**కుషాయిగూడ, మహా :** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి మల్లాపూర్ డివిజన్‌లో బీజేపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ఓలతో కలిసి ఓటర్ల జాబితాను పరిశీలిస్తూ అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు బీజేపీ మేడ్చల్ కౌన్సిల్ సభ్యుడు, 184, 185, 186 బూత్ శక్తి కేంద్రాల ఇంచార్జి సంగిశెట్టి రవీంద్రసాగర్ తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, ప్రతి అర్హుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా పార్టీ కృషి చేస్తోందన్నారు.ప్రత్యేక సవరణ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, ఓటర్ల వివరాల ధృవీకరణ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా ప్రతి అర్హుడి ఓటు హక్కును కాపాడేందుకు బీజేపీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఎల్ఏ 2, బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు సబితా యాదవ్, ఉత్తరం మాదాక్షి, ఏ. లింగేశ్వర్‌తో పాటు మరికొందరు కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం ..

- ఆగపల్లి-గున్గల్ మధ్య ప్రమాదం వ్యక్తి మృతి
- మృతుడు నల్గొండ జిల్లా వాసిగా గుర్తింపు

**ఇబ్రహీంపట్నం జూలై 2 మహా:** మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రామావత్ దామోదర్ (25) అక్కడికక్కడే మృతి చెందాడు. గురువారం రంగారెడ్డి జిల్లా, నాగార్జునసాగర్ హైవే, ఆగపల్లిగునగల్ మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో నల్గొండ జిల్లా మల్లేపల్లి మండలం, కొండ మల్లేపల్లి గ్రామం, గౌరీకుంట తండావాసి రామావత్ దామోదర్ (25) అనే వ్యక్తి మృతి చెందాడు. మృతుడు తన ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ వెళ్తుండగా, అటుగా వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న మంచాల సిఐ మధు, ఘటనాస్థలానికి చేరుకుని పరిసర ప్రాంతాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలను దర్యాప్తు చేసి త్వరలో వెల్లడిస్తామని మంచాల సీఐ మధు తెలిపారు.



# పోడు గుండా సీతారామ ప్రాజెక్టు

**సర్వే కోసం సమావేశం**

**కారేపల్లి, మహా :** సీతారామ ప్రాజెక్టు కు భూ సేకరణకు రెవెన్యూ, ఫారెస్టు, ఇరిగేషన్ శాఖల అధికారులు గురువారం కారేపల్లి మండలం పాటిమీదిగుంపులో సర్పంచ్ గుగులోత్ సుజాత సంతోష్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో అధికారులు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి రెవెన్యూ భూముల భూ సేకరణ పూర్తి చేయటం వారి పరిహారం ఇవ్వటం పూర్తి అయిందని తెలిపారు. ఫారెస్టు భూముల గుండా ప్రాజెక్టు కాలువ వెళ్తుండటం దానిలో పోడు భూములు ఉండటంతో పోడు సాగుదారులతో అధికారులు చర్చించారు. కాలువ పనులకు సంబంధించి సర్వే పనులు నిర్వహించటానికి సన్నహాలు జరుగుతున్నాయని వాటికి సహకరించాలని కోరారు. కాలువ క్రింద హక్కు పత్రాలు ఉన్న రైతులు ఎందరు, హక్కు లేకుండా సాగులో ఉన్న రైతుల వివరాలను అధికారులు సేకరించారు. సుమారు 30 మంది పోడు రైతుల భూములు సీతారామ ప్రాజెక్టు సేకరణకు అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈసమావేశంలో తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బీ .పద్మ, ఆర్ఐ జగదీష్, డీప్యూటి ఎఫ్ఆర్వో, ఇరిగేషన్ డీఈ, జీపీ కార్యదర్శి అశోక్, జీపీవో రవి తదితరులు పాల్గొన్నారు.

# వాళ్ల డ్రామా చూస్తుంటే బిగ్ బాస్ షో చూస్తున్నట్టుంది : బండి సంజయ్

**హైదరాబాద్, మహా :** కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న వ్యవహారం 'బిగ్ బాస్' షోను తలపిస్తోందని కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. పైకి పోరాటంలా కనిపిస్తున్నా, లోపల ఆ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని సోషల్ మీడియా వేదికగా విమర్శించారు.

ఈ రెండు పార్టీల అవినీతి, రాష్ట్ర అప్పులు, పాలనా వైఫల్యాలపై బహిరంగ చర్చ ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుకు సూచించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో తెలంగాణకు కేంద్రం అందిస్తున్న సహకారాన్ని కూడా ప్రజలకు వివరిద్దామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు 'డబుల్ ఎలిమినేషన్' తప్పదని, రాష్ట్రంలో 'డబుల్ ఇంజిన్' సర్కార్ రావడం ఖాయమని బండి సంజయ్ జోస్యం చెప్పారు.

# శ్రీవారి సన్నిధిలో ఉప ముఖ్యమంత్రి

- దీక్ష అనంతరం తిరుమల దర్శనం.
- వేద ఆశీర్వచనాలు.. తీర్థప్రసాదాల స్వీకరణ.
- రైల్వే కోడూరు నుంచి నేరుగా తిరుమలకుడిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.



**తిరుమల, మహా :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురువారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో నిర్వహించిన విబి జీ-రాం జీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం నేరుగా తిరుమలకు చేరుకున్న ఆయన, దీక్షలో భాగంగా శ్రీవారి సన్నిధిలో ప్రార్థనలు చేశారు. ఆలయ వేద పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి చిత్రపటంతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు. అధికారిక కార్యక్రమం అనంతరం తిరుమలకు చేరిక రైల్వే కోడూరు నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యక్రమాన్ని పూర్తి చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేరుగా తిరుమలకు చేరుకున్నారు. ప్రస్తుతం దీక్షలో ఉన్న ఆయన, అధికారిక కార్యక్రమం ముగిసిన తర్వాత శ్రీవారిని దర్శించుకోవాలని ముందుగానే నిర్ణయించుకుని సాయంత్రం ఆలయానికి వెళ్లారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయంలో కొద్దిసేపు ప్రత్యేక సేవల్లో పాల్గొన్నారు.

**వేద పండితుల ఆశీర్వచనం**

దర్శనం అనంతరం ఆలయ ప్రాంగణంలోని శ్రీ రంగనాయకుల మండపంలో వేద పండితులు పవన్ కళ్యాణ్‌కు వేద ఆశీర్వచనాలు అందించారు. అనంతరం స్వామివారి చిత్రపటంతో పాటు తీర్థప్రసాదాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర క్షేత్రంలో శ్రీవారి ఆశీస్సులు పొందడం తనకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని ఆయన సన్నిహితులతో పేర్కొన్నట్లు తెలిసింది.

**పలువురు ప్రజాప్రతినిధుల హాజరు**


పవన్ కళ్యాణ్ వెంట తిరుపతి శాసనసభ్యుడు ఆరణి శ్రీనివాసులు, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శివశ్రీనివాస్, హస్తకళల నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ తదితరులు కూడా శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

**ఆధ్యాత్మికతకు ప్రాధాన్యం**

ప్రభుత్వ కార్యక్రమాలతో బిజీగా ఉన్నప్పటికీ ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇస్తూ దీక్షలో భాగంగా తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం పవన్ కళ్యాణ్‌కు ఆనవాయితీగా కొనసాగుతోంది. అధికారిక బాధ్యతల మధ్య కూడా భక్తి, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రాధాన్యం ఇస్తూ శ్రీవారి ఆశీస్సులు పొందేందుకు తిరుమలకు రావడం విశేషంగా నిలిచింది.

# పెట్రో ధరల తగ్గింపు..ఇపుడు కాదు

**ఢిల్లీ, మహా:** దేశంలో పెరిగిన ఇంధన ధరల తగ్గింపుపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ కీలక వ్యాఖ్యలు చేసారు. ఓ సమావేశంలో విలేకరులు దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలను ఎప్పుడు తగ్గిస్తారని ప్రశ్నించగా, కేవలం కొన్ని రోజుల పాటు ముడి చమురు ధరలు తగ్గగానే దేశీయంగా రిటైల్ ధరలను తగ్గించడం సాధ్యం కాదని, రాబోయే కొన్ని వారాల పాటు అంతర్జాతీయంగా ఈ తక్కువ ధరలు నిలకడగా కొనసాగినప్పుడు మాత్రమే ధరల తగ్గింపు కుదురుతుందని ఆయన స్పష్టం చేశారు.





మహా పత్రిక



WWW.MAHAADAILY.COM | సినిమా వార్తలు | MOVIE NEWS | శుక్రవారం, హైదరాబాద్ | 03-07-2026

తెలుగు



# స్టార్ హీరో నుంచి కాజల్‌కు లవ్ ప్రపోజల్!

పెళ్లి, పిల్లల తర్వాత సినిమాలు బాగా తగ్గించేసింది కాజల్ అగర్వాల్. అప్పుడప్పుడు మాత్రమే సినిమాల్లో కనిపిస్తోందీ టాలీవుడ్ చందమామ. ప్రస్తుతం బాలకృష్ణ హీరోగా నటిస్తోన్న ఎన్బీకే 111 (వర్కింగ్ టైటిల్) సినిమాలో నటిస్తోంది కాజల్ అగర్వాల్. గోపీచంద్ మలినేని ఈ సినిమాకు దర్శకుడు. ఒకప్పుడు టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది కాజల్. ముఖ్యంగా దక్షిణాది సినిమా ఇండస్ట్రీలో క్రేజీ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగింది. అప్పట్లో ఈ టాలీవుడ్ చందమామ అందానికి కుర్రకారు ఫిదా అయిపోయారు. అయితే ఇలా కాజల్ అగర్వాల్ అందానికి పడిపోయిన వారిలో ఒక స్టార్ హీరో కూడా ఉన్నాడట. ఆ మధ్యన ఒక సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొన్న కాజల్, ఒక ఆసక్తికర విషయాన్ని బయటపెట్టింది. షూటింగ్ సమయంలో ఒక పాపులర్ హీరో తనకు ప్రపోజ్ చేశాడని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే, ఆ స్టార్ హీరో పేరు మాత్రం బయటపెట్టలేదు కాజల్ అగర్వాల్. దీంతో ఆ హీరో ఎవరబ్బా అని నెటిజన్లు తలలు గోక్కుంటున్నారు. కాగా కాజల్ అగర్వాల్ 2020లో గౌతమ్ కిచ్లూ అనే బిజినెస్ మెన్ ను పెళ్లి చేసుకుంది. 2022లో ఈ దంపతులకు నీల్ కిచ్లూ అనే బాబు జన్మించాడు. కాగా బాలయ్యతో కాజల్ నటించడం ఇది రెండోసారి. గతంలో భగవంత్ కేసరి సినిమాలో వీరు కలిసి నటించారు. ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది.సమంత ప్రధాన పాత్రలో నటించిన మా ఇంటి బంగారం సినిమా సూపర్ హిట్ టాక్ తో దూసుకెళ్లిపోతోంది. జున్ 19న విడుదలైన ఈ సినిమా ఇప్పటివరకు రూ. 70 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది.జయపజయాలతో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేస్తోంది టాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రీలీల.పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఇప్పుడు ఏపీ డిప్యూటీ సీఎంగా కీలక భాద్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇప్పుడాయన సినిమాలకు కాస్త బ్రేక్ ఇచ్చారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం 'పెద్ది' సినిమా షూటింగ్ పనుల్లో బిజీ బిజీగా ఉంటున్నాడు. బుచ్చిబాబు ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు.మా ఊరి పొలిమేర సినిమాతో తెలుగు ఆడియెన్స కు బాగా దగ్గరైపోయింది కామాక్షి భాస్కర్ల. ఇందులో ఆమె అభినయం అందరినీ ఆకట్టుకుంది.సినిమా ఇండస్ట్రీలో అతి సుదీర్ఘ కాలం పాటు హీరోయిన్ గా చేస్తోన్న ముద్దుగుమ్మల్లో మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ఒకరు.



# కుర్రాళ్ళకు నిద్ర లేకుండా చేస్తున్న హైదరాబాద్ పిల్ల..

రీతు వర్మ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.. 2016లో పెళ్లి చూపులు చిత్రంతో హీరోయిన్ గా పరిచయమైంది. ఈ ముద్దుగుమ్మ 10 మార్చి 1990న తెలంగాణలోని హైదరాబాద్ లో పుట్టింది. మల్లా రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల నుంచి బ్యాచిలర్ డిగ్రీ పట్టా తీసుకుంది.గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత మిస్ హైదరాబాద్ బ్యూటీ పోటీలో పాల్గొని ఫస్ట్ రన్నరప్‌గా నిలిచింది ఈ బ్యూటీ.2013లో ఎన్టీఆర్ బాద్‌షా చిత్రంలో కాజల్ చెల్లెలి పాత్రలో తొలిసారిగా వెండితెరపై కనిపించింది ఈ వయ్యారి.పెళ్లి చూపులు చిత్రం తో ఉత్తమ నటిగా నంది అవార్డును, ఉత్తమ నటిగా ఫిల్మ్‌ఫేర్ క్రిటిక్స్ అవార్డును అందుకుంది.తర్వాత కేశవ, నిన్నిలా నిన్నిలా, టక్ జగదీష్, వరుడు కావలెను, ఒకే ఒక జీవితం వంటి చిత్రాల్లో కథానాయకిగా ఆకట్టుకుంది రీతు వర్మ. తాజాగా తెలుగులో స్వాగ్ సినిమాలో నటించి మెప్పించింది. అలాగే ధృవ నచ్చతిరం: చాప్టర్ 1 - యుద్ధ కాండమ్ అనే తమిళ సినిమాలో నటించింది.



# నడుస్తుంటే వెనుక నుంచి ఫోటోలు, వీడియోలా?

## ఫైర్ అయిన హీరోయిన్

సాధారణంగా సెలబ్రిటీలు పబ్లిక్ ఈవెంట్స్‌కి వచ్చినప్పుడు వారిని మీడియా కవర్ చేయడం సహజమే. ఇక సినిమా తారలు అయితే ఎక్కడ కనిపించినా కెమెరాలు 'క్లిక్' అంటూనే ఉంటాయి. అయితే కొంతమంది ఫోటోగ్రాఫర్లు మాత్రం వారిని కెమెరాలను రకరకాల యాంగిల్స్‌లో పెట్టి సినీ తారలను అభ్యంతరకంగా చూపించే ప్రయత్నాలు ఈ మధ్య ఎక్కువగా జరుగుతున్నాయి. దీనిపై బాలీవుడ్ నటి నేహా ధూపియా ఫైర్ అయింది. అలా ఫోటోలు తీస్తున్న మీడియా ఫోటోగ్రాఫర్లపై ఆగ్రహం వ్యక్తం చేసింది.

**పదే పదే చెబుతున్నా వినరా?**

తాజాగా ముంబైలో ఈ ఈవెంట్‌కు హాజరైన నేహా ధూపియా.. అక్కడ తనను ఫోటోలు తీస్తున్న మీడియా ఫోటోగ్రాఫర్లపై ఫైర్ అయింది. 'మీలో ఎవరు వెనుకవైపు నుంచి ఫోటోలు , వీడియోలు తీస్తున్నారు? ఎందుకు అలా చేస్తున్నారు. నన్నే కాదు ఏ హీరోయిన్‌ని కూడా వెనుక నుంచి ఫోటోలు తీయొద్దు. బ్యాగులు సర్దుకుంటుంటే.. పుస్తకాలు తీసుకుంటున్నా.. చివరకు నార్మల్‌గా నడచుకుంటూ వెళ్తే కూడా వెనక నుంచి ఫోటోలు, వీడియోలు తీస్తున్నారు? ఇలాంటి పనులు చేయొద్దని పదే పదే చెబుతున్నా ఫోటోగ్రాఫర్లు వినడం లేదు. మీడియాతో ఎంతో గౌరవంగా మాట్లాడతాం. మీరు కూడా అంతే మర్యాదగా నచుడుకోండి' అని నేహా సీరియస్ అయింది.

**అందుకే సీరియస్..**

నేహా ధూపియా ఈ స్థాయిలో సీరియస్ అవ్వడానికి గల కారణం కూడా ఉంది. గతంలో ఆమె రన్నింగ్ ట్రాక్‌పై పరుగెడుతుండగా.. కొంతమంది ఇబ్బందికరమైన యాంగిల్స్‌లో ఫోటోలు, వీడియోలు తీశారు. అవి నెట్టింట బాగా వైరల్ అయ్యాయి. నెటిజన్స్ దారుణమైన కామెంట్స్ పెట్టారు. తాజా ఈవెంట్‌లో కూడా అలా నడుస్తుండగా..వెనుక నుంచి ఫోటోలు తీయడంతో పాత విషయాన్నిగుర్తు చేస్తూ ఆమె వారిపై ఆగ్రహం వ్యక్తం చేసింది.సెలబ్రిటీలను కవరేజ్ చేసేటప్పుడు ఒకరి వ్యక్తిగత పరిధులు దాటకుండా చూసుకోవడం అవసరమని ఆమె పేర్కొన్నారు. పదే పదే హెచ్చరించినా వినకపోవడం వల్లే తాను ఈ విధంగా అందరి ముందు స్పందించాల్సి వచ్చిందని వివరించారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారగా.. ఆమె తీసుకున్న స్టాండ్‌కు నెటిజన్స్ మద్దతు ఇస్తూ కామెంట్స్ పెడుతున్నారు.

# బాక్సాఫీస్ వద్ద రూ.6000 కోట్ల కలెక్షన్స్..


ఈ ఏడాది ఇండియన్ బాక్సాఫీస్‌ని 'దురంధర్ 2' షేక్ చేస్తే.. ప్రపంచవ్యాప్తంగా మాత్రం హాలీవుడ్ మూవీ 'ప్రాజెక్ట్ హెయిల్ మేరీ' రఫ్ఫాడించింది. అంతరిక్ష నేపథ్యంగా సాగే ఈ సైన్స్ ఫిక్షన్ అడ్వెంచర్ చిత్రానికి ఫిల్ లార్డ్, క్రిస్టోఫర్ మిల్లర్ దర్శకత్వం వహించారు. ఈ ఏడాది మార్చిలో విడుదలైన ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ సొంతం చేసుకుంది.తెలుగు సహా పలు ప్రాంతీయ భాషల్లోనూ రిలీజైన ఈ చిత్రం.. నగరాల్లో మంచి రెస్పాన్స్ అందుకొని ప్రపంచ వ్యాప్తంగా రూ.6000 కోట్ల కలెక్షన్స్‌ని రాబట్టింది. ఇప్పుడీ చిత్రం ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతోంది. జులై 3 నుంచి ప్రముఖ ఓటీటీ అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం స్ట్రీమింగ్ కానుంది. ఇప్పటికే రెంటల్ పద్దతిలో యూట్యూబ్‌లోనూ అందుబాటులో ఉంది.

**ప్రాజెక్ట్ హెయిల్ మేరీ కథేంటంటే..**

రేల్యాండ్ గ్రేస్(ర్యాన్ గాస్లింగ్) అనే ఓ వ్యోమగామి గతాన్ని మర్చిపోతాడు. ఊహించని విధంగా అంత రిక్ష నౌకలో మేల్కొంటాడు. అలాంటి ఇతడు తన తెలివితేటలు ఉపయోగించి, ముంచుకొస్తున్న ప్రమాదం నుంచి మానవాళిని ఎలా రక్షించాడు? అనేది మిగతా స్టోరీ. ఇలాంటి కంటెంట్‌తో గతంలోనూ చాలా సినిమాలు వచ్చాయి కానీ..విజువల్స్ అద్భుతంగా ఉండడంతో సరికొత్త సినిమా చూశామనే ఫీలింగ్ కలుగుతుంది. అంతరిక్ష నేపథ్య సినిమాలు ఇష్టపడే వాళ్లకు ఈ చిత్రం బాగా నచ్చుతుంది.




# బాత్రూంలో జారి పడ్డా.. 48 కుట్లు పడ్డాయి : అఖిల్



'ఏజెంట్' సినిమా తర్వాత అఖిల్ అక్కినేని మూడేళ్ల గ్యాప్ తీసుకొని ఇప్పుడు 'లెనిన్'తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. అయితే అంత గ్యాప్ ఎందుకు తీసుకోవాల్సి వచ్చిందో తాజాగా ఆయన వివరించారు. లెనిల్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'ఏజెంట్ తర్వాత వరసగా సినిమాలు చేయాల్సింది. కానీ ఆ సినిమా విడుదలైన మూడు నెలలకు ప్రమాదవశాత్తు బాత్రూంలో పడ్డాను. నా చేతికి గాజు ముక్కలు బలంగా గుచ్చుకున్నాయి. దీంతో ఎడమ చేతి వేళ్లకు రెండు శస్త్ర చికిత్సలు జరిగాయి. మొత్తం 48 కుట్లు పడ్డాయి. 16 నెలల పాటు విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చింది. అందుకే మూడేళ్ల గ్యాప్ వచ్చింది' అని అఖిల్ వివరణ ఇచ్చాడు. ఇనేళ్లు గ్యాప్ ఇచ్చినందుకు తన అభిమానులు కోపంగా ఉన్నారని.. మరోసారి అలా జరగదని వాళ్లకు నేను హామీ ఇస్తున్నాను అని అఖిల్ అన్నారు. లెనిన్ విషయానికొస్తే.. మురళీ కిశోర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించారు. జులై 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఫిట్నెస్ సీక్రెట్ చెప్పిన హీరోయిన్ లయ..



సినీ నటి లయ ఒకప్పుడు కథానాయికగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడే పెళ్లి చేసుకుని సినిమాలకు విరామం ఇచ్చింది. అయితే ఇటీవలే సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసింది. ఇదిలా ఉంటే.. తన వయస్సు కనిపించకుండా, నిత్యం చురుకుగా, ఫిట్‌గా ఉండటానికి గల రహస్యాలను ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు. కేవలం నటీనటులు మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆమె చెప్పుకోచ్చారు. ఫిట్‌నెస్ అనేది కేవలం అందం కోసం కాదని, ఆరోగ్యంగా ఉండటానికి, వ్యాధులను దూరం చేసుకోవడానికి అత్యవసరమని లయ చెప్పారు. పెళ్లి తర్వాత, పిల్లలు పుట్టాక చాలా మంది మహిళలు తమ శరీరంపై శ్రద్ధ వహించడం మానేస్తారని లయ అన్నారు. ఒకానొక సమయంలో తాను కూడా "నా పని అయిపోయింది, నన్ను ఎవరు చూస్తారులే" అని భావించానని, కొత్త బట్టలు కూడా కొనుక్కోలేదని ఆమె గుర్తు చేసుకున్నారు. అయితే, కాలక్రమేణా వయస్సు కేవలం ఒక సంఖ్య మాత్రమేనని, మనం ఎప్పుడూ ఫిట్‌గా ఉండాలని ఆమె గ్రహించారు. "మనము ఫిట్‌నెస్ లేకపోతే డిసీజెస్ ఇంకా ఫాస్ట్ గా వస్తాయి, ఎటాక్ అవుతాయి, ఓల్డ్ ఏజ్ ఎక్కువ ఫాస్ట్ గా వస్తుంది" అని ఆమె హెచ్చరించారు. శారీరకంగా చురుకుగా ఉండటం వల్ల వృద్ధాప్యాన్ని కొంత కాలం పాటు వాయిదా వేయవచ్చని ఆమె అన్నారు. జిమ్‌కు వెళ్లి వ్యాయామాలు చేయడం కన్నా ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ కోసం డ్యాన్స్‌లు చేయడం తనకు మరింత ఆసక్తిని, ప్రేరణను ఇస్తుందని లయ తెలిపారు. జిమ్‌ను వాయిదా వేయడానికి వర్షం, ఎండ, పిల్లలు వంటి అనేక సాకులు వెతుకుతానని, కానీ రీల్స్ విషయంలో అలా ఉండదని ఆమె సరదాగా చెప్పారు. లయస్ డ్యాన్స్ అకాడమీ పేరుతో డ్యాన్స్ స్కూల్ నడుపుతున్న లయ, తన విద్యార్థులతో కలిసి ఈ రీల్స్‌ను రూపొందిస్తారు. ఈ విద్యార్థులు ఇప్పుడు ఆమెకు సన్నిహితులైన స్నేహితులుగా మారారు. వీరంతా రెండు గంటల దూరంలో ఉన్నప్పటికీ, ఒకే రకమైన సానుకూల ఆలోచనలు కలిగి ఉండటం వల్ల వారితో కలిసి డ్యాన్స్ చేయడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని లయ వెల్లడించారు. ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ, సరదాగా గడుపుతూ, వారం రోజుల పని ఒత్తిడిని వీకెండ్‌లో ఇలాంటి కార్యకలాపాలతో తొలగించుకుంటామని ఆమె తెలిపారు.



# గత్తరలేపుతున్న దృశ్యం పాప..

## కుర్రాళ్ళకు నిద్రలేకుండా చేస్తున్న ఎస్తేర్...

సాధారణంగా సినీరంగంలో చైల్డ్ ఆర్టిస్టులుగా అలరించిన చిన్నారులు.. ఇప్పుడు హీరోహీరోయిన్లుగా మారిన సంగతి తెలిసిందే. 'దృశ్యం' సినిమాలో విక్టరీ వెంకటేష్ చిన్న కూతురిగా క్యూట్ యాక్టింగ్‌తో తెలుగు, మలయాళ ప్రేక్షకులను మెప్పించిన చైల్డ్ ఆర్టిస్ట్ గుర్తుంది కదా? ఆ చిన్నారే ఎస్తేర్ అనిల్. అప్పట్లో హోమ్లీ లుక్‌లో కనిపించిన ఈ పాప, ఇప్పుడు హీరోయిన్‌గా మారి తన గ్లామరస్ ఫోటోలతో సోషల్ మీడియాను ఒక్కసారిగా షేక్ చేస్తోంది!సినిమా అవకాశాలతో పాటు సోషల్ మీడియాలో నిత్యం లేటెస్ట్ క్రేజీ ఫోటో షూట్స్‌ను షేర్ చేస్తూ ఫాలోయింగ్‌ను భారీగా పెంచుకుంటోంది.కేరళలోని వయనాడ్ కు చెందిన ఎస్తేర్ అనిల్.. పాపనాశం చిత్రంలో కమల్ హాసన్ కుమార్తెగా నటించింది. ఆమె 2010లో మలయాళ చిత్రం నల్లవన్ లో బాలనటిగా అరంగేట్రం చేసింది. ఎస్తేర్ మూడో తరగతిలో ఉండగానే.. మోహన్ లాల్ తో కలిసి నటించిన 'ఒరు నాల్ వరుమ్' సినిమాతో గుర్తింపు తెచ్చుకుంది.ఆ సినిమా ఆమెను అందరి దృష్టిని ఆకర్షించింది. 'దృశ్యం' మూడు భాషా వెర్షన్లలో నటించి తనకు పాన్ఇండియన్ గుర్తింపు తెచ్చుకుంది.

EDITOR, PRINTER,PUBLISHER AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, PRINTED AT 19-12-458, BAIRAGIPATTEDA, TIRUPATHI - 517501, A.P., REGD NO : APTEL/2014/58382. PH NO : 6300992296, Email : mahapathrika2003@gmail.com. PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. Corporate Office : 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana, IN - 500034